ప్రజాశక్తి

సోమవారం 21 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పోరాటమే మార్గం

- బర్లీ పొగాకును కంపెనీలు కొనటం లేదు..
- ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు..
- రైతులతో రైతుసంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

రైతులతో మాట్లాడుతున్న తలపనేని రామారావు

ప్రజాశక్తి-పంగులూరు

నల్లబర్లీ పొగాకును కొనే పరిస్థితుల్లో కంపెనీలు లేవని, ప్రభుత్వం కూడా రైతుల పరిస్థితి పట్టించుకోవటం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు పోరాటం తప్ప మరో మార్గం లేదని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అన్నారు. ఆదివారం రాత్రి పంగులూరు మండలంలోని నూజిలపల్లి దళిత కాలనీలో కౌలు రైతులతో ఆయన మాట్లాడారు. ఈ కాలనీలో సుమారు 200 కుటుంబాలు ఉన్నాయి. ప్రతి కుటుంబం కౌలు కుటుంబమే.. ప్రతి కుటుంబం సుమారు రెండు ఎకరాల నుండి పది ఎకరాల వరకు సాగు చేశారు. అంతా ఈ సంవత్సరం నల్లబర్లీ పొగాకుని సాగు చేశారు. ఎకరాకు రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టారు. పెట్టుబడి మొత్తం వడ్డీలకు తీసుకొచ్చిన అప్పేనని కౌలు రైతులంటున్నారు. అప్పులు తీర్చలేక, వడ్డీలు చెల్లించలేక ఇప్పటికే అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. అందరి ఇళ్లల్లో పొగాకు నిల్వలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రైతులతో రామారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం బర్లీ పొగాకు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. మొదట కంపెనీల వాళ్లే రైతులను ప్రోత్సహించి నల్లబర్లీ పొగాకు సాగు చేయించి, ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ పట్టించుకోవటం లేదని పేర్కొన్నారు. ఇదే పరిస్థితి ఒకటి, రెండు నెలలు సాగితే రైతులు ▶ 2లో

ఎన్నాళ్లకెన్నాళ్లకో..!

- ఏడేళ్ల తరువాత డిఎస్‌సి నోటిఫికేషన్
- ఎన్నికల హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- జిల్లాలో 629 పోస్టులకు నోటిఫికేషన్
- జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షల నిర్వహణ
- హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఏడేళ్ల తరువాత మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలయ్యింది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నెరవేరస్తూ ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు కానుకగా రాష్ట్ర విద్యా శాఖ నోటిఫికేషన్ విడుదల చేయటం గమనార్హం. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయటం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 16,347 పోస్టులకు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. గత వైసిపి ప్రభుత్వ హయాం ఐదేళ్ళ కాలంలో డిఎస్‌సి నోటిపికేషన్ విడుదల కాలేదు. వైసిపి ప్రభుత్వం కాల పరిమితి ముగిసే సమయంలో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చినా ఉపయోగం లేకుండా పోయింది. ప్రస్తుతం మెగా డిఎస్‌సి ప్రకటన ద్వారా ఆ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్లు అయింది. అయితే వైసిపి ప్రభుత్వం హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌కు డిఎస్‌సి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో చలానాలు చెల్లించారు. వాటిపై నోటిఫికేషన్‌లో ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

జిల్లాలో 629 పోస్టులకు నోటిఫికేషన్

రాష్ట్ర విద్యా శాఖ ప్రకటించిన మెగా డిఎస్‌సిలో ప్రకాశం జిల్లాలో 629 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఇందులో స్కూల్ అసిస్టెంట్ ▶ 2లో

ప్రాణాలు తీసిన పిడుగు

పెద్దఓబినేనిపల్లిలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

పిడుగు పడటంతో ఇద్దరు మృతిచెందిన ఘటన మండలంలోని పెద్దఓబినేనిపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఆదివారం సాయంత్రం మండలంలో గాలివాన బీభత్సం సష్టించింది. ఆ వెంటనే పిడుగులు పడ్డాయి. పెద్దఓబినేనిపల్లి గ్రామంలోని దళిత కాలనీలో పిడుగుపడటంతో కాలనీకి చెందిన గోచిపాతుల ఆకాష్(18), పులిగుజ్జు సన్నీ (15) ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అక్కడికి సమీపంలో ఉన్న మరో విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. ఆకాష్, సన్నీని బేస్తవారిపేట వైద్యశాలకు తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఇద్దరి మృతితో కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మృతిచెందిన ఆకాష్, సన్నీ

పేలుడు పదార్థాలున్న గోడౌన్‌పై పోలీస్ దాడులు

- రూ. 20 లక్షల విలువైన జెలిటిన్ స్టిక్స్ స్వాధీనం
- ఇద్దరు నిందితులు అరెస్టు

6లో ▲

బూరేపల్లి కొండకు గుండు

యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

3లో ▲

ముగిసిన జాతీయ స్థాయి ఎడ్ల పోటీలు

సత్తా చాటిన నంద్యాల జిల్లా ఎడ్లజత

పోటీల్లో పాల్గొన్న ఎడ్లజత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సారథ్యంలో జాతీయ స్థాయిలో ఎడ్ల పోటీలను స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. సీనియర్ విభాగంలో నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపరమానుదిన్నె గ్రామానికి చెందిన కుందురు రాంభూపాల్‌రెడ్డి ఎడ్లజత 2310.06 అడుగులతో మొదటి స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతిగా రూ.1,20,000/- నగదును సొంతం చేసుకున్నాయి.

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌కు చెందిన ఆర్‌ఆర్ బుల్స్ డి రోహన్‌బాబుకు చెందిన ఎడ్లజత 2117.10 అడుగులతో రెండో స్థానంలో నిలిచాయి. ద్వితీయ బహుమతిగా రూ.90 వేల నగదును సొంతం చేసుకున్నాయి.

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన ఎం రమేష్‌బాబు యాదవ్‌కు చెందిన ఎడ్లజత 20256.10 అడుగుల దూరం బండను లాగి మూడో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు రూ.70 వేల నగదును రమేష్‌బాబు అందుకున్నారు.

బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పివిఎస్‌ఆర్ బుల్స్ పావులూరి వీరాస్వామి చౌదరికి చెందిన ఎడ్లజత 2004 అడుగుల దూరంతో నాలుగో స్థానంలో నిలవగా రూ.50 వేల నగదును సొంతం చేసుకున్నాయి.

నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపరమానుదిన్నె గ్రామానికి చెందిన కుందురు రాంభూపాల్‌రెడ్డికి చెందిన మరో ఎడ్లజత 2001.01 అడుగుల దూరంతో ఐదవ స్థానంలో నిలవగా రూ.30 వేల నగదును అందజేశారు.

మార్కాపురం మండలంలోని బొడిచెర్ల గ్రామానికి చెందిన తిండి నక్షత్రారెడ్డి ఎడ్లజత 1816.03 అడుగుల దూరంతో ఆరో స్థానంలో నిలవగా రూ.20 వేల నగదు అందజేశారు. బహుమతి ప్రదానోత్సవంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

AUCTION NOTICE

ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థకు చెందిన సూర్యలంక హోటల్ యూనిట్ నందు (స్క్రాప్ ఐటమ్స్) అనగా ఇనుప సామాన్లు, చెక్క మెటీరియల్స్, అల్యూమినియం, ఎలక్ట్రికల్ మరియు యు.పి.వి.సి. మెటీరియల్స్ **ది. 28-04-2025 మధ్యాహ్నం 12.00 గంటలకు** సూర్యలంక యూనిట్ నందు వేలం వేయబడును. వేలంలో పాల్గొన దలచిన వారు డిపాజిట్ **రూ. 2000/-** చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. డిపాజిట్ సూర్యలంక హోటల్ యూనిట్ నందు చెల్లించి తగిన రసీదు పొందవలెను. (డిపాజిట్ అమౌంటు తిరిగి ఇవ్వబడదు.)

ఇట్లు : **డివిజనల్ మేనేజర్,** ఎపిటిడిసి, **విజయవాడ.** సెల్ : **88977 02929, 90100 06962, 88978 42929.**

మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టుకు విశేష స్పందన లభించింది. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 5వ తరగతి విద్యార్థులు 56 మంది, 6వ తరగతి విద్యార్థులు 53 మంది, 7వ తరగతి విద్యార్థులు 60 మంది, 8వ తరగతి విద్యార్థులు 60 మంది, 9వ తరగతి విద్యార్థులు 23 మంది కలిపి మొత్తం 253 మంది పరీక్షకు హాజరయ్యారు. ప్రవేశ రుసుం రూ.50తో ఏర్పాటు చేసిన ఈ టాలెంట్ టెస్టు విజేతలలో 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు మొదటి బహుమతి రూ.1,500, 9వ తరగతికి రూ.2,500, రెండో బహుమతిగా 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు రూ.వెయ్యి అందించనున్నారు. ఈ టాలెంట్ టెస్టు ఆ పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దొంతా కిశోర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మెరుగైన ప్రతిభను వెలికితీసేలా టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులకు భోజనం, రవాణా చార్జీలు వంటి సౌకర్యాలు కల్పించారు. దీంతో మండలంలోని మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ టాలెంట్ టెస్టులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ దొంతా నిఖిలా కిరణ్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KOTHEMASU ANANTHA LAKSHMI KUMARI (Old Name),** W/o. KOTHEMASU GAJAPATHI MOHAN RAO, Resident of D.No.-10-46-1, Gopala rao Gari Veedhi Addanki Town, Addanki Mandal, Bapatla dist A.P -523201., have Changed my name as **KOTHAMASU ANANTA LAKSHMI KUMARI (New Name), W/o. KOTHAMASU GAJAPATHI MOHAN RAO (New Name).** Here after my name is known as **KOTHAMASU ANANTA LAKSHMI KUMARI (New Name), W/o. KOTHAMASU GAJAPATHI MOHAN RAO (New Name).**

ఎన్నాళ్లకెన్నాళ్లకో.!

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు 39 పోస్టులు, హిందీ 23, ఇంగ్లీషు 95, గణితం 94, భౌతిక శాస్త్రం 24, జీవ శాస్త్రం 70, సాంఘిక శాస్త్రం 106, వ్యాయామ విద్య 72, సెకండరీ గ్రేడ్ టీచర్స్ 106 పోస్టులు ఉన్నాయి.

పరీక్షల షెడ్యూల్ ఇలా...

మెగా డిఎస్‌సికి ఏప్రిల్ 20న నోటిఫికేషన్ ప్రచురించారు. ఈ నెల 20 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్ ద్వారా ఫీజులు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. నమూనా పరీక్షలు మే 20 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ప్రాథమిక కీ విడుదల తరువాత 7 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. అభ్యంతరాలు స్వీకరణ గడువు ముగిసిన 7 రోజుల తరువాత తుది కీ విడుదల చేస్తారు. తుది కీ విడుదల చేసిన 7 రోజుల తరువాత మెరిట్ జాబితా విడుదల చేస్తామని విద్యా శాఖ సంచాలకులు నోటిఫికేషన్‌లో ప్రకటించారు.

మెగా డిఎస్‌సి ప్రకటించటం సంతోషం
- పి.చందన శ్రీ, ఎస్‌జిటి అభ్యర్థి, ఒంగోలు

రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సిని ప్రకటించటం సంతోషంగా ఉంది. గత ఏడేళ్ళ తరువాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల అయింది. గత మూడు సంవత్సరాలుగా శిక్షణ తీసుకుంటున్నాం.

ఏడేళ్ళుగా ఎదురు చూస్తున్నా..
పి.ఎస్తేరమ్మ, ఫిజికల్ సైన్స్ అభ్యర్థి, కోడూరివారిపాలెం

మెగా డిఎస్‌సి కోసం ఏడేళ్ళుగా ఎదురు చూస్తున్నాం. ఎట్టకేలకు డిఎస్‌సి నోటిఫికేషన్ రావటం ఆనందంగా ఉంది. డిఎస్‌సి నోటిఫికేషన్‌లో ఫిజికల్ సైన్స్ పోస్టులు 24 మాత్రమే ఉండటం కాస్త బాధ కలిగిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు
ఎల్.మౌనిక, ఎస్‌ఏ మ్యాథ్స్ అభ్యర్థి, కరవది

మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గత ఐదేళ్ళుగా డిఎస్‌సి కోసం శిక్షణ తీసుకుంటున్నా. జిల్లాలో గణితం 95 పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. మెగా డిఎస్‌సి ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఉంది.

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 'రెడ్డి సంక్షేమ సేవా సంఘం' ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్తంభం సెంటరులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆదివారం ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానం కూడా చేపట్టారు. ఈ సేవా కార్యక్రమానికి కూలూరి పెద్దిరెడ్డి-వెంకట నరసమ్మల జ్ఞాపకార్థంగా కుమార్తె కూలూరి పద్మాలక్ష్మి ఆర్థికంగా సహకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి రామిరెడ్డి, మార్కాపురం మండల అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, గుంటక భాస్కర్‌రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, చదలవాడ రామి రెడ్డి, హనుమారెడ్డి, కందుల బలరామిరెడ్డి, సాదుల యోగి రెడ్డి, ఎస్‌వి రమణారెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, కుందూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామంలో ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పోరాటమే మార్గం..

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా మునిగిపోతారని అన్నారు. ప్రస్తుతం రైతులను పట్టించుకునే నాథుడే లేడని చెప్పారు. గత నెల రోజుల నుండి తాము రైతులను కలుస్తూ ఆందోళన చేస్తున్నా.. అటు ప్రభుత్వంలో గానీ, ఇటు కంపెనీ యాజమాన్యంలో గానీ కదలిక రాలేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన తప్ప రైతులకు మరే మార్గం లేదని పేర్కొన్నారు. రైతులు, కౌలు రైతులంతా ఆందోళన చేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. పోరాటం చేయకపోతే ఏ సమస్య పరిష్కారం కాదని, పోరాటం ద్వారానే పొగాకు కొనుగోలు చేయించుకోవాలని అన్నారు. రైతులంతా కలిసికట్టుగా ఐకమత్యంగా ముందుకు రావాలని, అండగా ఉండేందు కు రైతుసంఘం, కౌలు రైతు సంఘం సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఇంకొల్లులో త్వరలో జరగబోయే సదస్సుకు హాజరుకావాలని రైతులను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెరుకూరు వెంకటేశ్వర్లు, విప్పర్ల ఏబు, విప్పర్ల మనోహర్, విప్పర్ల బుల్లయ్య, రామారావు, డోలా ఆంజనేయులు పాల్గొన్నారు.

ADVERTISEMENT
IN THE COURT OF THE HON'BLE PRL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT REPALLE
O.S.No: 231/2024

Between:-
పెనుమూడి ఎలిజబెత్ రాణి ...పిటిషనర్ / వాది
మరియు
గంటా అనసూయ మరో 3 మంది ...ప్రతివాదులు

To
2వ ప్రతివాది :
గంటా పూజ @ శోబేల పూజ,
D/o లేటు గంటా శ్రీనివాసరావు.
3వ ప్రతివాది :
గంటా దివ్య @ ఘట్టమనేని దివ్య,
D/o లేటు గంటా శ్రీనివాసరావు.
పేటేరు గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా.

ఈ పైనెంబరు ఓ.ఎస్. లోని రెస్పాండెంట్‌కి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున ది.2-5-2025 ఉదయం గం॥ 10.30.ని॥లకు ప్రత్యక్షంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపవలెను. లేనియెడల మీపరోక్షమందు తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదాతేది: 2-5-2025 ఇట్లు

M. CHINANANCHARAIAH
Advocate for Petitioner
D.No: 5-30-31, 22nd Ward,
Korrapatiyanistreet, RepalleTown,
Bapatla District, Pin No: 522265
cell : 8328186538, 9505419148

ADVERTISEMENT
IN THE COURT OF THE HON'BLE PRL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT REPALLE
I.A.No:486/2024 in O.S.No: 231/2024

Between:-
పెనుమూడి ఎలిజబెత్ రాణి ...పిటిషనర్ / వాది
మరియు
గంటా అనసూయ మరో 3 మంది ...ప్రతివాదులు

To
2వ ప్రతివాది :
గంటా పూజ @ శోబేల పూజ,
D/o లేటు గంటా శ్రీనివాసరావు.
3వ ప్రతివాది :
గంటా దివ్య @ ఘట్టమనేని దివ్య,
D/o లేటు గంటా శ్రీనివాసరావు.
పేటేరు గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా.

ఈ పైనెంబరు ఐ.ఎ.లోని రెస్పాండెంట్‌కి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున ది.2-5-2025 ఉదయం గం॥ 10.30.ని॥లకు ప్రత్యక్షంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపవలెను. లేనియెడల మీపరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 2-5-2025 ఇట్లు

M.CHINANANCHARAIAH
Advocate for Petitioner
D.No:5-30-31, 22nd Ward,
Korrapatiyanistreet, RepalleTown,
Bapatla District, Pin No: 522265
cell : 8328186538, 9505419148

ప్రజాశక్తి
సోమవారం 21 ఏప్రిల్ 2025

బూరేపల్లి కొండకు గుండు

◆ యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు ◆ జేబులు నింపుకుంటున్న నాయకులు ◆ ప్రభుత్వ ఖజానాకు చిల్లు ◆ మాముళ్ల మత్తులో అధికారులు

ప్రజాశక్తి-మద్దిపాడు

పచ్చదనంతో కళకళలాడాల్సిన కొండ కరిగిపోతుంది... నాటి వైసిపి నుంచి నేటి టిడిపి నేతల వరకు అనుమతులు లేకపోయినా అడ్డదిడ్డంగా తవ్వేస్తున్నారు... ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయం రూ.కోట్లల్లో ఉన్నప్పటికీ అది నేతల జేబుల్లో వెళ్తోంది.. భారీ ఎత్తున గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నా అధికారులు ఇటు వైపు ఎందుకు తొంగి చూడటం లేదు.

మండల పరిధిలోని అన్నంగి పంచాయతీ పరిధిలో బూరేపల్లి గ్రామ సర్వే నెంబర్ 446లో మొత్తం 440.20 ఎకరాలలో కొండ విస్తీర్ణం ఉంది. అందులో సర్వే నెంబర్ 472లో 94.42 ఎకరాలు పోలీస్ బెటాలియన్‌కు స్థలాన్ని కేటాయించగా మిగిలిన ప్రాంతమంతా కొండ ఉంది. ఈ కొండ ఇండ్రస్టియల్ ఏరియా గ్రోత్‌సెంటర్ వెనుక వైపున ఉంది. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు చేసి కొండను ఒకవైపు బోడిగుండు చేసి రూ.కోట్లు సంపాదించారని ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. ఇక మేమేమీ తక్కువ తినలేదంటూ ప్రస్తుతం అధికార పార్టీ అయిన టిడిపి నేతలు కొండకు మరోవైపు చక్కగా గుండు కొండుతున్నారు.

కొండను చదునుచేసి గ్రావెల్ తరలించిన దృశ్యం

రాత్రివేళల్లో తవ్వకాలు....

గ్రోత్ సెంటర్ వెనుక వైపున పోలీసు క్వార్టర్స్‌కు వెళ్లే దారి, వెనుక వైపున నిబంధనలకు వ్యతిరేకంగా మొన్నటి వరకు రాత్రుల్లో పెద్దఎత్తున జెసిబిలతో తవ్వకాలు చేస్తున్నారు. రాత్రి 9 గంటల నుంచి వేకువజామున 5 గంటల వరకు ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం. మొన్నటి వరకు రెండు జేసిబిలు, 16కు పైగా టిప్పర్ లారీలు తిరిగేవి. ఇప్పుడు ఒక జెసిబి తవ్వకాలు చేస్తుండగా 10 టిప్పర్లకు పైగా తిరుగుతున్నాయి. రోజుకు 50 నుంచి 100 టిప్పర్లకు పైగానే గ్రావెల్ తరలిపోతుండగా, అనుమతులు లేని వెంచర్‌లకు ఈ టిప్పర్లు క్యూ కడుతున్నాయి. నిత్యం టిప్పర్లు వేగంగా వెళ్తుండటంతో గ్రోత్ సెంటర్‌లోని రోడ్లు ధ్వంసం అవుతున్నాయి.

కాసుల వర్షం కురిపిస్తున్న గ్రావెల్

కొండలో ఎర్ర బంగారం లాంటి గ్రావెల్ దొరుకుతుండటంతో దానికి డిమాండ్ బాగా ఉంది. అక్రమ గ్రావెల్ తవ్వకాలతో దానిని ఆదాయ వనరుగా మార్చుకున్న అధికార పార్టీ నాయకులకు కాసుల వర్షం కురిపిస్తోంది. రోజుకు 50 నుంచి 100కు పైగా టిప్పర్లు తిరుగుతుండగా అధికార పార్టీ నాయకులకు ఒక్కో టిప్పర్‌కు రూ.2వేలు, జెసిబికి రూ.500 చెల్లిస్తున్నట్లు సమాచారం. టిప్పర్ల యజమానులు దూరాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు తీసుకుంటున్నారని చెబుతున్నారు. రోజుకు రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ పది పైసలు కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతున్నా రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులకు భారీగా ముడుపులు అందుతుండటంతో వారు కిమ్మనకుండా ఉంటున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తులో నుంచి లేస్తారో లేదో వేచి చూడాలి.

స్టేషన్ టు.. గ్రావెల్ కొండ...

ఇటీవల కొన్ని నెలలు కిందట అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు తరలిస్తున్న 12 లారీలను ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ అర్ధరాత్రి సమయంలో మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. వాటిని స్థానిక స్టేషన్‌కు తరలించారు. అప్పుడు ఈ విషయం పెద్ద చర్చనీయాంశం అయింది. వాటికి పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించడంతో వాటిని అధికారులు వదిలి పెట్టారని ఆ టిప్పర్లకు చెందిన వారు చెబుతున్నారు. స్టేషన్ నుంచి విడుదల అయిన వెంటనే మరలా టిప్పర్లు నేరుగా కొండకు వెళ్లి గ్రావెల్‌ను తరలిస్తున్నాయి. యథావిధిగా వారి పని వారు చేసుకున్నారు. గ్రావెల్ తవ్వకాలు ఏ రేంజ్‌లో జరుగుతున్నాయో దీనిని బట్టే అర్థం అవుతోంది. నేషనల్ హైవేపై రాత్రుల్లో రయ్ రయ్ మని తిరుగుతున్నా వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అనుమతులు లేని వెంచర్లకు ఈ గ్రావెల్ తరలిపోతుంది. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అక్రమంగా తరలి వెళ్తున్న గ్రావెల్ తవ్వకాలను అడ్డుకొని ప్రకృతి సంపదను కాపాడాలని, ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తవ్వకాల్లో మంత్రి తాలుకా నాయకులు..

ఇటీవల కొన్ని కారణాల వలన తవ్వకాలు ఆపినా ఎప్పుడో మధ్య మధ్యలో చిన్న గ్యాప్‌లో తవ్వకాలు చేస్తున్నారు. రెండు రోజుల నుంచి పగలు పూట కూడా ఈ తవ్వకాలు మొదలు పెట్టారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాకు చెందిన ఓ మంత్రి తాలుకా నాయకులు కనుసన్నల్లోనే ఈ తవ్వకాలు జోరందుకున్నాయి. మా జిల్లా పరిధిలోని లిమిట్స్‌లోనే తవ్వుతున్నామని మీ ఏరియా పరిధిలో తవ్వడం లేదంటూ వారు చెబుతున్నారు. మంత్రి తాలుకు మనుషులు కావడంతో లోకల్ నాయకులు కక్కలేక మింగలేక ఉన్నారు. మన నియోజకవర్గంలోకి పక్క జిల్లాకు చెందిన నేతలు వచ్చి గ్రావెల్ తరలించడం పట్ల స్థానిక నాయకుల్లో కొంత అసంతృప్తి నెలకొంది.

శిద్దా హనుమంతరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శిద్దా హనుమంతరావు షష్టిపూర్తి వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పి.గుడిపాడులోని కృష్ణ సాయి యూనిట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఆయన భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఒంగోలు ఉపాస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాలలో 92 మంది రక్తదానం చేశారు. 400 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉద్యోగులు, ఇబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు, ఈసీజీ పరీక్షలు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా భరత్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలలో శిద్దా జయంత్ ఆశిష్, శిద్దా తేజస్వి, కె.ఉదయభాను, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ డైరెక్టర్ ప్రకాష్, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ వెన్నెల, కృష్ణ సాయి గ్రానైట్స్ జనరల్ మేనేజర్ ఎం.రాంబాబు, డి.రామచంద్రారెడ్డి, టీవీ మురళీమోహన్రావు, బి.కమలాకర్, రాజా, ఆంజనేయులు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పండ్లు పంపిణీ చేస్తున్న శిద్దా వెంకటేశ్వరరావు, హనుమంతరావు

మంత్రి డాక్టర్ స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

మంత్రి డాక్టర్ స్వామికి సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రంలో ఆర్డినెన్సు విడుదల చేసినందుకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలిసి ఆదివారం రాత్రి శింగరాయకొండ మండల తెలుగుదేశం పార్టీ మాదిగలు కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, రావినూతల జయకుమార్, పొనుగోటి శ్రీహరి, డొక్కా కిషోర్, గర్నెపూడి సుబ్రహ్మణ్యం, పొనుగోటి లాజరు, రావినూతల ఏడుకొండలు, మంచు మాలకొండయ్య పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అంబేద్కర్ కమిటీ సభ్యులు

నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అంబేద్కర్ కమిటీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో ఈనెల 23వ తేదీన వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నిరసన శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టరు ఆవిష్కరించారు. ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పెద్ద ఎత్తున ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని దీనిని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్.ఇస్మాయిల్, షేక్.సుల్తాన్, షేక్.షరీఫ్, జావీద్, షేక్.కరీం, ఆర్.మోహన్, కె.నాంచార్లు, పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు. శింగరాయకొండ అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు పులగుర కష్ణయ్య, ప్రిన్సిపాల్ దమ్మాల నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పామూరు

గాయపడిన శ్రీనివాసులు

రోడ్డు క్రాస్ చేస్తుండగా వేగంగా వస్తున్న కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పామూరు మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో పామూరు-సిఎస్పురం హైవేపై జరిగింది. అందిన వివరాల మేరకు.. మందా శ్రీనివాసులు అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై హైవేను క్రాస్ చేస్తుండగా అదే సమయంలో పామూరు వైపు నుంచి సీఎస్‌పురం వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న మందా శ్రీనివాసులు రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని పామూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కందుకూరు తరలించారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

నల్లూరి కాంతమ్మకు సీపీఎం నేతల నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కార్యదర్శి మరియు హైకోర్టు లాయర్ నల్లూరి మాధవరావు తల్లి నల్లూరి కాంతమ్మ మృతిచెందారు. ఆమె అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మండలంలోని జిఎల్ పురంలో మృతి చెందగా ఆమె భౌతికాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లూరి మాధవరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు పూసపాటి వెంకట్రావు, బంక సుబ్బారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, కొల్లూరు వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, బి హనుమంతరావు, జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, ఐలు నాయకులు ఎడ్లవల్లి రమేష్, ఏడుకొండలు, రాఘువులు, డాక్టర్ హరిణి, సీపీఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

- షాదీ ఖానాలో ముస్లిం పెద్దలు రౌండ్ టేబుల్ సమావేశం
- ఈ నెల 25న పెద్ద ఎత్తున నిరసన పిలుపు
- సమావేశంలో సిపిఎం నాయకులు బాబురావు

ప్రజాశక్తి- చీరాల

వక్ఫ్ చట్ట సరవణ రాజ్యాంగ విరుద్ధమని, మైనార్టీల హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నాయకులు ఎన్ బాబురావు కోరారు. స్థానిక ముస్లిం షాది ఖానా ఆవరణలో జమాయత్ ఉలమ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో ముస్లిం సంఘాల పెద్దలు మాట్లాడారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకించారు. వక్ఫ్ చట్ట సవరణ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా మైనారిటీల మతపరమైన హక్కులకు ముప్పు కలిగిస్తుందని పలువురు ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 25న శుక్రవారం జామియత్ ఉలమా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపడుతున్నట్లు ప్రకటించారు. ముస్లిం సంఘాల పెద్దలు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని ప్రపంచానికి చాటిన ప్రజల మధ్య మతోన్మాద పార్టీలు చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీల హక్కులకు దీర్ఘకాలిక ముప్పు తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటుకల్పించడం వల్ల ముస్లిముల మాటకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు. దీని ప్రభావం కేవలం మైనార్టీలపైనే కాదని, భవిష్యత్తులో హిందువులు, క్రైస్తవులపై కూడా పడుతుందని అన్నారు. వేటపాలెం, ఈపురుపాలెం, కొత్తపేట, గంజిపాలెం, చీరాల పరిధిలోని మసీదులకు చెందిన పెద్దలందరూ భారీగా నిరసన శాంతి ర్యాలీ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ హుమయున్ కబీర్, షేక్ అల్లాబక్షు, సౌకత్ ఆలీ, ముక్తి మహమ్మద్ షఫీ, హబీబుల్లాసాహెబ్, అబ్దుల్ సలీం, కొత్తపేట షేక్ అల్లాబక్షు, షేక్ కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం మతపెద్దలు

ప్రార్థనలో పాల్గొన్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

ఈస్టర్ ప్రార్థనల్లో నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలోని విద్యానగర్ సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ఆదివారం జరిగిన ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనల్లో శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న జెవి మోహనరావు

24 నుంచి తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సామజిక బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో గత 14 ఏళ్లుగా కళను ఆయుదంగా చేసుకొని సామాజిక ఇతివృత్తాలను ప్రజలకు చేరువ చేస్తూ కళా రంగాల ద్వారా సామాజిక మార్పు కోసం శ్రీకారం స్వచ్ఛంద సంస్థ, సామాజిక అభివృద్ధి, ప్రపంచ శాంతి కోసం రోటరీ క్లబ్ కృషి చేస్తున్నట్లు శ్రీకారం రోటరీ కళా పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, జాష్టి అనురాధ, జాష్టి మోహన రావు తెలిపారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. ఈ నెల 24 నుండి 26 వరకు మార్టూరులోని నాగరాజుపల్లి సెంటర్ సమీపంలోని మద్ది సత్యనారాయణ కంపెనీ ఆవరణలో శ్రీకారం రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో 15వ రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24న నాటిక పోటీలను రోటరీ 3150 జిల్లా గవర్నర్ కె శరత్ చౌదరి ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సన్మానించనున్నట్లు తెలిపారు. సామాజిక ఇతివృత్తాలతో మూడు రోజులపాటు జరగనున్న నాటిక పోటీలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, ఈశ్వర ప్రసాదా?జ హుస్సేన్ పాల్గొన్నారు.

24న ప్రదర్శించు నాటికలు

విజయవాడ న్యూ స్టార్ మోడరన్ థియేటర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎంఎస్ చౌదరి రచించి, దర్శకత్వం వహించిన 'కపిరాజు', పొన్నూరు రసఝరి ఆధ్వర్యంలో వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వంలో పిన్నమనేని మృత్యుంజయరావు రచించిన 'గురితప్పిన వేట', విజయవాడ యంగ్ థియేటర్ ఆధ్వర్యంలో ఆర్ వాసు దర్శకత్వంలో పిటి మాధవ్ రచించిన '27వ మైలురాయి', శ్రీకారం రోటరీ కళాపరిషత్ మార్టూరు సమర్పణలో ఎస్ జయరావు దర్శకత్వంలో జెవి మోహనరావు రహించిన 'యాభై కోట్లు' నాటికలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని చవిటి పాలెంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం గ్రామ నాయకులు గంజి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో రెండు అదనపు తరగతి గదులు, పార్కు, పార్కులోని ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ, త్రాగునీటి వాటర్ ప్లాంట్, రూ.30లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న పరిమి కోటేశ్వరరావు పదవీ విరమణ సభలో పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

పండ్లు పంపిణీ చేస్తున్న బాపట్ల శాసన సభ్యులు నరేంద్రవర్మ

కొల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఏరియా వైద్యశాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, మహిళా నాయకురాలు పల్లం సరోజిని, ఆంధ్రియ, వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని గన్నవరం, పూనూరు, వింజనంపాడు, అనంతవరం, పోలూరు తదితర గ్రామాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను టిడిపి కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరిపారు. కేకును పంచి జన్మదిన శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగయ్య చౌదరి, రంగారావు, సుధీర్, బెనర్జీ, తారక, కె వంశీ, హనుమంతరావు పాల్గొన్నారు.

కొల్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక ఎస్టి కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి 75కేజీల భారీ కేకును శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబు చేతుల మీదగా కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో కంప్యూటర్ గదిని ప్రారంభించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు చెరుకుపల్లిలో ఘనంగా నిర్వహించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కొనకాల రవికిరణ్, టిడిపి రాష్ట్ర నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, తాత ఏడుకొండలు, టిడిపి మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు పాల్గొన్నారు. కావూరు, గూడవల్లి, నడింపల్లి, రాజోలు, కనగల రాంబట్లపాలెం, గుల్లపల్లి, ఆరుంబాక తదితర గ్రామాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

సంతమాగులూరు : స్థానిక గ్రంథాలయ నందు చదవడం మాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన కేకును విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

అమృతలూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఉత్తర దళితవాడ జగజ్జీవనరావు విగ్రహం దగ్గర వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చంద్రబాబు, నక్క ఆనందబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

చెరుకుపల్లిలో చంద్రబాబు జన్మదిన కేకు కట్ చేస్తున్న శివప్రసాద్

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిపిస్తున్నారని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు పట్టణంలో ఘనంగా జరిపారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టిఆర్ విగ్రహం వద్ద నుండి గడియార స్థంభం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిడిపి, జనసేన, బిజెపి నేతలు కలిసి చంద్రబాబు పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో అంధకారంలో ఉన్న ఎపిలో వెలుగులు నింపేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. 75ఏళ్ల వయసులో కూడా 20ఏళ్ల యువకునిలా చంద్రబాబు ప్రజల కోసం 18 గంటలు పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పోలవరం, రాజధాని నిర్మాణం పూర్తవుతాయని అన్నారు. అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీతో టీచర్ల నియామకం చేపడతామని నిరుద్యోగ అభ్యర్థులకు మంత్రి లోకేష్ హామీ ఇచ్చారని అన్నారు. 2025లో పాఠశాలలు తెరవడానికి ముందే టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీమేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు, లోకేష్ ఇద్దరి మాటలను నిలబెడుతూ ప్రభుత్వం డీఎస్సీ ప్రకటన చేసిందని అన్నారు. ఇచ్చిన మాటకు తెలుగుదేశం కట్టుబడి ఉంటూ ప్రతి హామీని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, సయ్యద్ బాబు పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ఎంపీని కలిసిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి వచ్చిన సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఆదివారం ఎంపి మాగుంటని వారు పరామర్శించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసి చైర్మన్ దానం సుబ్బారావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఒంగోలులోని అగ్నిమాపక కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కె.శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి వి.శ్రీనివాసులరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం జరిపిస్తున్న వైద్యులు చాపల వంశీకృష్ణ, శాంతకుమారి

5 వేల మందికి అన్నదానం

వైభవంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-కొత్తపట్నం

శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా కొత్తపట్నం పల్లవపాలెం బిల్డింగుల పాలెంలో కొలువుదీరి ఉన్న శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆదివారం సాయంత్రం రామాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ చాపల వంశీకష్ణ ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యానికేతన్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా హాస్పిటల్ సిబ్బంది ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. గ్రామం మొత్తం సుమారు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ అభివద్ధికి తోడ్పడిన వివిధ రంగాల ప్రముఖులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చాపల వినుకొండయ్య, శ్రీవాణీ విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కొటేశ్వరరావు, శ్రీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ డైరెక్టర్ చాపల శ్రీనివాసులు, శ్రీరామ్ హాస్పిటల్ వైద్యులు చాపల శాంత కుమారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హైస్కూళ్లలో విలీనం తగదు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉన్నత పాఠశాలలలో 1, 2 తరగతుల విలీనం తగదని, ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఎపిటిఎఫ్ డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులు కొన సాగించాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి.కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బి.వెంకటరావు, గౌరవాధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్. లక్ష్మీనారాయణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్, ఐఫియా కౌన్సిలర్స్ యం. రాఘవరావు, పి.వి. సుబ్బారావు ఆదివారం నాడు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. 117 జీవో పూర్తిగా రద్దు చేసి హైస్కూళ్ళలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపి ప్రాథమిక పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తుంటే ప్రభుత్వం 1, 2 తరగతులను కూడా హైస్కూళ్లల్లో విలీనం చేయడం సమంజసం కాదన్నారు.

నీట్ మోడల్ పరీక్షకు స్పందన

మోడల్ పరీక్ష పేపర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కృష్ణారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డివైఎఫ్ఐ నిర్వహించిన నీట్ మోడల్ పరీక్షకు స్పందన లభించింది. నగరంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో నీట్ మోడల్ పరీక్ష, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించారు. మోడల్ పరీక్ష పేపర్‌ను ఎల్‌బిజి భవనం డైఫీ జిల్లా కార్యాలయంలో కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.కృష్ణారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కష్ణారావు మాట్లాడుతూ డివైఎఫ్ఐ సమాజ అభివద్ధి తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించటంలో ముందుందన్నారు. మోడల్ పరీక్షలు నిర్వహించటం అభినందించదగిన విషయమన్నారు. నీట్ కోసం ప్రిపేరు అవుతున్న విద్యార్థులకు, పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు మోడల్ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. కెఎఫ్.బాబు మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చలివేంద్రాలు,వేసవి కాలంలో చిన్నపిల్లకు సమ్మర్ క్యాంపులు నిర్వహించటం జరుగుతోందన్నారు. మోడల్ పరీక్షలో జిల్లా 1, 2, 3 ర్యాంకులు సాధించిన వారిని ప్రోత్సహించటం కోసం అభినందన సభలో మెమోంటోస్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్, వై.దానియేల్, నాయకులు టి.సురేష్, టి.నవీన్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

'మేడే'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పామూరు

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా పూర్వ నాయకులు సయ్యద్ హనీఫ్ అన్నారు. ఆదివారం పప్పు వెంకోబురావు మీటింగ్ హాల్లో ఎస్.కె అల్లాబక్ష అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మే ఒకటిన మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, నాయకులు ఇమామ్ హుస్సేన్‌బాషా, షేక్ మస్తాన్, జహంగీర్ పాల్గొన్నారు.

పేదరికం అంతమే చంద్రబాబు లక్ష్యం

సిఎం జన్మదిన వేడుకల్లో మంత్రి స్వామి, దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. పి4తో రాష్ట్రంలో పేదరికం అంతం చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యమని అన్నారు. ఆదివారం నాడు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు కొండపిలోని నూతన సచివాలయం భవనం వద్ద మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాయకులతో, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏయంసి చైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వల్లూరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వల్లూరమ్మ దేవాలయంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు తూర్పునాయుడుపాలెంలో ఘనంగా నిర్వహించారు.

కనిగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

యర్రగొండపాలెంలో..

మంత్రి స్వామి

మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య హాజరయ్యారు. ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో తూర్పునాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, దామచర్ల అనిల్, డాలు వెంకటరావు, మొలకలపల్లి కోటేశ్వరరావు, బొజ్జా శ్రీను, కాకుమాని శ్రీకాంత్, మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు, టంగుటూరి టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, సర్పంచి మద్దిరాల మమత పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో ఒంగోలు టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుకొండ సుబ్రహ్మణ్యం, నాయకులు యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు, శింగరాజు రాంబాబు, వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ పాల్గొన్నారు.

– సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో ఒంగోలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

కనిగిరి: కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, వివిఆర్ మనోహర్ రావు, బేరి పుల్లారెడ్డి, తెలుగు మహిళ నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు: పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, జడ్పీటీసీ బుడత మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, టీడీపీ నాయకులు దప్పిలి భాస్కర్‌రెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో..

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలో టిడిపి కార్యాలయంలో ఆదివారం నాడు సిఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి సుబ్బారావు, నలగాటి మల్లికార్జున నాయుడు, మంత్రూ నాయక్, చిట్టేల వెంగళరెడ్డి, బివి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, కొత్తమాసు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఒంగోలులో మాగుంటకు కేక్ తినిపిస్తున్న దామచర్ల

– టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని ఆయన స్వగృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దర్శి: దర్శిలో సిఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి–సుబ్బారావు, దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, చిన్న, వాసు పాల్గొన్నారు.

గిద్దలూరులో..

దర్శిలో..

పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభించిన బిఎఫ్ఎ సభ్యులు

బస్టాండ్ సెంటర్లో పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజల ఇబ్బందుల దృష్ట్యా బిఎఫ్ఎ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ధారా రవికిరణ్మయి సూచించారు. భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ల పంచాయతీ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. బిఎఫ్ఎ అధ్యక్షులు బివి గోపీనాథ్ మాట్లాడుతూ ప్రజల అవసరాల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్లు నిర్మించినట్లు తెలిపారు. మహిళా ప్రయాణికులు సౌకర్యార్థం వీటిని బిఎఫ్ఎ సభ్యులు ముందస్తు ప్రణాళికతో రూ. 6లక్షల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. మహిళా టాయిలెట్లను సర్పంచ్, పురుషుల టాయిలెట్లను గోపీనాథ్ ప్రారంభించారు. సొమ్ము చెల్లించి వినియోగించుకునే ఈ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో బిఎఫ్ఎ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి శివరామకృష్ణ, ఎంపీ వెంకట్రావు, చందలూరి రామకోటేశ్వరరావు, బులిశెట్టి జయబాబు, కొన్నిపాటి సత్యనారాయణ, కొంగర చలమయ్య సిద్ధాంతి, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, చెన్నయ్య, కౌతరపు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దలను స్మరించుకుంటూ ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి - చీరాల

క్రైస్తవులకు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈస్టర్ వేడుకలు ఆదివారం వివిధ ప్రార్థన మందిరాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మరియమ్మపేటలోని పునీత అంథోని ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రైస్తవులు తమ బంధువుల సమాధులను శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు చేశారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి, పలు ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

క్యాండిల్ ర్యాలి నిర్వహిస్తున్న క్రైస్తవులు

యద్దనపూడి : మండలంలోని సూరవరపుపల్లి, యద్దనపూడి, జాగర్లమూడి, అనంతవరం, చింతపల్లిపాడు, యనమదల, వింజనంపాడు, పూనూరు, గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పండుగ జరుపుకున్నారు. వేకువ జామున సమాదుల వద్దకు వెళ్లి తమ పెద్దల సమాదుల వద్ద క్రొవత్తులు వేలిగించి పెద్దలను గుర్తు చేసుకున్నారు. వీధుల్లో క్రొవ్వత్తులుతో ర్యాలీ నిర్వహించారు. సూరవరపు పల్లి చర్చి నందు పాస్టర్ స్టాన్లీ జోన్స్ బైబిల్ భక్తులకు పండులు, ఫలహారాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో పాస్టర్లు శాంతి కుమార్, రిచర్డ్స్ పచ్చ, ప్రసాద్, రాజశేఖర్, పాస్టరమ్మలు మౌనిక పచ్చ, సుధారాణి, ఆశీర్వాదం, రాజ శేఖర్, యాకోబు, జీవరత్నం, మేరిబాబు, మణెమ్మ పాల్గొన్నారు.

పేలుడు పదార్థాలున్న గోడౌన్‌పై పోలీస్ దాడులు

- రూ. 20 లక్షల విలువైన జెలిటిన్ స్టిక్స్ స్వాధీనం
- ఇద్దరు నిందితులు అరెస్ట్
- బాపట్ల డిఎస్పీ జి రామాంజనేయులు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

జనావాసాల మధ్య ప్రమాదకరంగా నిల ఉంచిన ప్రేలుడు పదార్థాల గోడౌన్‌పై మార్టూరు, సంతమాగులూరు సీఐలు మాదినేని శేషగిరిరావు, వెంకటరావు తమ సిబ్బందితో దాడులు చేసి రూ. 20లక్షల విలువైన జెలిటిన్ స్టిక్స్ స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన వివరాలు వెల్లడించారు. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాసం హనుమంతరావు గత కొన్నేళ్లుగా గ్రానైట్ క్వారీలో రాళ్ళ పేల్చడానికి వినియోగించే జెలిటిన్ స్టిక్స్, ఎలెక్ట్రికల్ డిటొనేటర్, ఆర్డినరీ డిటొనేటర్, వాటి ఫ్యూజ్ వైర్లను తెలంగాణలోని మేడ్చల్ జిల్లా కీసర మండలలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న సాల్ ఓ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి ఎటువంటి బిల్లులు లేకుండా కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని మార్టూరు సమీపంలోని నాగరాజుపల్లిలో మిడాల వేణుగోపాల్‌కు చెందిన పొలంలో ఏర్పాటు చేసిన గోడౌన్‌ను లీజుకు తీసుకొని అక్రమ ప్రేలుడు పదార్థాల వ్యాపారం నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఈ మేరకు

మాట్లాడుతున్న బాపట్ల డిఎస్‌పి జి రామాంజనేయులు

తమకు అందిన సమాచారం మేరకు మార్టూరు, సంతమాగులూరు సీఐలు ఈ నెల 19న మెరుపు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 5టన్నుల జిలెటిన్ స్టిక్స్‌ను, ఒక లారీని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి నిర్వాహకుడైన దాసం హనుమంతరావు, దాసం వీరాంజనేయులును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడైన హనుమంతరావు, మిడాల వేణుగోపాల్ పేరుతో ఉన్న లైసెన్స్ అక్రమంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రేలుడు పదార్థాలు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నాగరాజుపల్లి గ్రామస్తులు ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పోలిసుల తనిఖీలో ప్రమాదకరమైన ప్రేలుడు పదార్థాలు ఎటువంటి బిల్లులు లేకుండా అధిక మొత్తంలో నిల్వ ఉంచినట్లు గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు.

వదంతులు నమ్మొద్దు : డిఎస్పీ

వేరొకరి పేరుతో ఉన్న లైసెన్స్ వినియోగించి ప్రేలుడు పదార్థాల వ్యాపారం చేయడం చట్టరీత్య నేరమని డిఎస్పీ తెలిపారు. కొన్ని సోషల్ మీడియాలో వైసిపి నేతపై పోలీసులు కుట్ర పన్ని అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తమని స్పష్టం చేశారు. వైసిపి నాయకుడికి చెందిన గోడౌన్‌పై దాడులు నిర్వహించడంతో అందులో అక్రమంగా నిల్వ ఉంచిన ప్రమాదకరమైన జెలిటిన్ స్టిక్స్, ఇతర మందు గుండు సామాగ్రి బయటపడ్డాయని తెలిపారు. వాటిని ప్రత్యేక వాహనంలో తరలించాల్సి ఉండగా అటువంటి నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా సాధారణ వాహనంలో తరలిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని తెలిపారు. వాస్తవాలు తెలుపకుండా తప్పుడు ప్రచారాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నిబద్ధతతో విద్యార్థులను తీర్చిదిద్దారు..

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి - వేటపాలెం

విద్యార్థులను నిబద్ధతతో తీర్చిదిద్దే వ్యక్తి భవనం బద్రిరెడ్డి అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మండలంలోని అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆమె మాట్లాడారు. సభకు సీనియర్ ఉపాధ్యాయులు కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ బద్రిరెడ్డి ఎక్కడ పనిచేసినా నిబద్దత, నిజాయితీతో నిస్వార్థంగా పనిచేశారని అన్నారు. పాఠశాల్లో వసతులు కల్పన, విద్యార్థులకు మంచి విద్య అందిచడంపై దృష్టి నిలిపి పని చేశారని కొనియాడారు. బద్రిరెడ్డి చేసింది చూశాక ఈ పాఠశాలకు ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ యర్రం వెంకటేశ్వరరెడ్డి, వివిధ మండలాల ఎంఇఒలు శివకోటేశ్వరరావు, నాగేశ్వరావు, వీరాంజనేయరావు, వెంకట రామయ్య, మొలబంటి వెంకటేశ్వర్లు, సహజ సాహితి అధ్యక్షులు వడలి రాధాకృష్ణ, బత్తుల ట్రస్ట్ అధ్యక్షులు బత్తుల బ్రహ్మరెడ్డి, వివిధ పాఠశాలల హెచ్ఎంలు శ్రీనివాసరావు, ఫణి సత్య నారాయణ, శేఖర్, మాల్యాద్రి, రత్నకుమారి, చీరాల సుబ్రహ్మణ్యం, వీరాంజనేయులు పాల్గొని బద్రిరెడ్డి సేవలను కొనియాడారు. 1984లో సర్వీసులో చేరి అంచలంచలుగా ఎదిగారని అన్నారు. గత 40ఏళ్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా, హెచ్ఎంగా, 2004 నుండి అదే యాజమాన్యంలోని ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయునిగా, 2011 నుండి హెచ్ఎంగా చీరాల ఆదినారాయణపురం, ఎయిడెడ్ పాఠశాల్లో పని చేస్తూ 2023లో ఎయిడెడ్ పాఠశాలల విలీనంలో భాగంగా జిల్లా పరిషత్ యాజమాన్యంలోకి వచ్చారని అన్నారు. మొదట కారుమంచిలో చేరిన 65 రోజుల్లో బదిలీపై అక్కాయపాలెం వచ్చారని అన్నారు. సన్మాన గ్రహీత బద్రిరెడ్డి మాట్లాడుతూ తాను ఏరికోరి ఈ వృత్తిలోకి వచ్చానని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా తృప్తి ఇచ్చిందని అన్నారు. తన వృత్తిలో ఎదుగుదలకు గతంలో ఆదినారాయణపురం ఎయిడెడ్ పాఠశాల గట్టి పునాదని, ఎక్కడ పనిచేసినా ఉపాధ్యాయులు, సిబ్బంది బాగా సంహరించారని అన్నారు. ఏ పనినైనా ఇష్టంతో చేస్తే పెద్ద కష్టం అనిపించిదని అన్నారు. ఎప్పటి పని అప్పుడే చేసేవాడినని, అందువలనే తనకు ఎప్పుడూ పని ఒత్తిడి ఉండేది కాదన్నారు. అనంతరం జెడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబం సభ్యులు, బంధుమిత్రులు భవనం బద్రిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం, రత్నప్రభ, వాణి, వెంకట రమణ పాల్గొన్నారు.

బద్రిరెడ్డి దంపతులను సత్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

శిథిలావస్థకు చేరిన పల్లెకోన వంతెన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బ్రిటిష్ కాలంలో భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై పల్లెకోన గ్రామ వద్ద నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. 20ఏళ్ల క్రితమే ఈ వంతెన పిల్లర్లు పగుళ్లు ఇచ్చాయి. అప్పటి నుండి అధికారులు ఈ వంతెన పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డెల్టా ఆధునికరణ కోసం నిధులు వెచ్చించి వంతెనలు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ సమయంలోనే పల్లెకోన వద్ద శిథిలావస్థకు చేరిన వంతెన నిర్మిస్తారని ప్రజలు భావించారు. అధికారులు వంతెన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ ఆ పని కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుండి ప్రయాణికులు, వాహనదారులు బిక్కు బిక్కుమంటూ ఈ వంతెనపైనే ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటీవల ఈ వంతెన కొంత భాగం విరిగి కింద పడిపోవటంతో పోలీసులు అధికారులు పగిలిన ప్రాంతంలో భారికేట్లు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు అమర్చారు. రేపల్లె నుండి భట్టిప్రోలు వరకు ప్రధాన రహదారి మార్గంలో ఉన్న ఈ వంతెనపై నిరంతరం బాపట్ల, గుంటూరు, చీరాల, విజయవాడ, తెనాలి వంటి ప్రాంతాలకు రేపల్లె నుండి ఆర్టీసీ బస్సులు, లారీలు, ఆటోలు ప్రయాణిస్తూ ఉంటాయి. పల్లెకోన, రాచూరు, ఆలముడి వంటి గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన భట్టిప్రోలు రావడానికి ఇదే ప్రధాన మార్గం. శిథిలావస్థకు చేరిన వంతెన ఏ సమయంలో ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ వంతెనను తాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ప్రమాదం జరగక ముందే నూతన వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాద భరితంగా ఉన్న పల్లెకోన వంతెన

బైక్ అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - కారంచేడు

చీరాల, కారంచేడు రహదారిలో కారంచేడు సమీపంలో బైకు అదుపుతప్పి ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ముగ్గురు యువకులు ఆదివారం ఉదయం చీరాల సముద్ర స్థానానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కారంచేడు సమీపంలో కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి పక్కనున్న పంట పొలాల్లోకి దూసుకెళ్లారు. విషయం తెలుసుకున్న కారంచేడు ఎస్ఐ వెంకటరావు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఆటోలో చీరాల ప్రభుత్వ వైదేశాలకు తరలించారు. గాయపడిన యువకుల్లో ఒకరు తీవ్ర గాయాలు కావడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి చీరాల్లోనే చికిత్స అందిస్తున్నట్టుగా ఎస్ఐ వెంకటరావు తెలిపారు.

అదుపు తప్పి పడిపోయిన బైకు

ఇలా అయితే ఇల్లు కట్టినట్టే..

- అసంపూర్తి గృహాల లబ్ధిదారులకు ప్రభుత్వ సాయం మంజూరు
- అమాంతంగా పెరిగిన ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో జగనన్న కాలనీ లేఅవుట్లను ఏర్పాటు చేశారు. అందులో పీఎంఏవై పథకం కింద యర్రగొండపాలెం మండలంలో 609, త్రిపురాంతకం మండలంలో 598, పుల్లలచెరువు మండలంలో 167, పెద్దారవీడు మండలంలో 173, పెద్దదోర్నాల మండలంలో 253 కలిసి మొత్తం 1800 పక్కా గృహాలకు ప్లాట్లను కేటాయించి పక్కా గృహాలను మంజూరు చేశారు. స్థలాలు ఉన్న వారికి గాను యర్రగొండపాలెం మండలంలో 964, త్రిపురాంతకం మండలంలో 1109, పుల్లలచెరువు మండలంలో 694, పెద్దారవీడు మండలంలో 400, పెద్దదోర్నాల మండలంలో 474 చొప్పున మొత్తం 3581 పక్కా గృహాలు మంజూరయ్యాయి. కొందరు పునాదుల వరకు, మరికొందరు గోడల వరకు నిర్మాణాలు పూర్తి చేసుకుని అసంపూర్తిగా నిలిపివేశారు. మరికొందరు అప్పులు చేసి నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు లబ్ధిదారులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదనపు సాయం ప్రకటించింది. అది కొందరికి మాత్రమే.. మిగిలినవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అదనపు సాయం అందరికి వర్తింపజేయాలి

టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం నాయకులు

గృహాలు మంజూరై పూర్తి కాకుండా వివిధ దశల్లో మిగిలి ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వం అదనపు సాయంగా మంజూరుచేసే నిధులను వర్తింపజేయాలి. అప్పుడే వారికి కొంతమేరకు వెసులుబాటు కలుగుతుంది. మధ్యలో నిలిచిపోయిన పక్కా గృహాలను అదనపు సాయంతో పూర్తి చేసుకోగలుగుతారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

సురేష్ బాబు, హౌసింగ్ డీఈ, యర్రగొండపాలెం

ప్రభుత్వ ఆదేశాల మేరకు అసంపూర్తి గృహాల లబ్ధిదారులలో కొంతమందికి అదనపు సహాయం మంజూరైంది. ఆ సహాయాన్ని పక్కా గృహాల నిర్మాణ దశలను బట్టి అందజేస్తున్నాం. మిగిలిన వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం, ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరిస్తాము.

మాట్లాడుతున్న ఎస్టియు నాయకులు

ఉపాధ్యాయుల కేటాయింపు అసంబద్ధం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల కేటాయింపు అసంబద్ధం, గందరగోళంగా ఉందని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బడుగు శ్రీనివాస్, గుడివాడ అమరనాథ్ ఆరోపించారు. విలేకరులతో ఆదివారం మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఒక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్పు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తామని పత్రికల్లో ఊదరగొట్టిన విద్యా శాఖ అధికారులు ఇప్పుడు 60 మంది దాటితేనే 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తామని మాట మార్చడం ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమేనని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలు పునాది వంటివని అన్నారు. వాటిని బలహీన పర్చడం అంటే బలహీనమైన పునాదిపై భవనం కట్టడం వంటిదేనని అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు పెను ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. రోల్‌తో సంబంధం లేకుండా ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి వేరువేరుగా ఉండడం ఆర్‌టిఈ చట్టానికి విరుద్ధం అన్నారు. ఫౌండేషన్ పాఠశాలకు 1:30, బేసిక్ ప్రాథమిక పాఠశాలకు 1:20, హై స్కూలులో ఉన్న ప్రాథమిక పాఠశాలకు 1:10 ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి అనేది ప్రాథమిక పాఠశాలలపై వివక్ష చూపడమేనని అన్నారు. అన్ని రకాల ప్రాథమిక పాఠశాలలకు ఒకే టిపిఆర్ ఉండాలని కోరారు. యుపి పాఠశాలకు అదనంగా ఉన్న సబ్జెక్టు టీచర్లను కేటాయించకుండా అందరిని ఎస్టీటిలనే కేటాయించడం గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలపై సవతి ప్రేమ చూపిడ మేనని అన్నారు. 117 జీఓతో గత ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను బలహీనపరిస్తే నేటి కూటమి ప్రభుత్వం 117 జీఓ సవరణ ఉత్తర్వులు పేరుతో ప్రాథమిక పాఠశాలను మరింతగా బలహీనపరచ్చే చర్యలకు పూనుకోవటం విస్తుగొలిపే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. వేసవిలో జరుగబోయే ఉపాధ్యాయుల బదిలీలు తప్పనిసరిగా మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో జరపాలని కోరారు. వెబ్ కౌన్సిలింగ్ విధానంలో అనేక సాంకేతిక తప్పిదాలు ప్రతిసారి జరుగుతున్నాయని అన్నారు.

అగ్నిమాపక పరికరాలపై అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఓ

అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

అగ్ని ప్రమాదం చిన్నదని అశ్రద్ధ చేయొద్దని, అదే పెద్ద నష్టానికి దారితీస్తుందని అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. అగ్ని ప్రమాదాల వారోత్సవ ముగింపు సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అనుకోని రీతిలో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణంలోని జేమ్స్ హై స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక పరికరాల పనితీరును విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జేమ్స్ హై స్కూల్ డైరెక్టర్ ఆదెళ్ళ విజయకుమార్, అగ్నిమాపక సిబ్బంది మునాఫ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేపల్లె ఎఫ్ఓ వై సాంబశివరావు

రేపల్లె : స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. అగ్నిమాపక అధికారి వై సాంబశివరావు అగ్ని ప్రమాదాలు నివారించే పరికరాలు ప్రదర్శనగా ఉంచి వాటి ఉపయోగాలు ప్రజలకు వివరించారు. వారం రోజులపాటు వివిధ రంగాల వారికి ప్రమాదాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టే చర్యలు, ఆపదలో ఉన్నవారిని రక్షించే విధానం, అధునాతన అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగేందుకు ఎక్కువగా అవకాశాలుంటాయని, జాగ్రత్తలు పాటించడం ద్వారా నివారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్రాలు, గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎన్ నాగేశ్వర రావు, ఎస్ నాగేంద్రరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ వి వెంకటరావు ఆదివారం దాడి చేశారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.4090 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు హరికృష్ణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంగ్ల ఉపాధ్యాయుడు పచ్చారు హరికృష్ణ ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచారు. మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయునిగా ఆయన చేసిన కృషి, గ్రామీణ విద్యార్థుల జీవితాలను మార్చే దిశగా అడుగులు వేసింది. గత ఏడేళ్లగా ఆయన ఐలవరంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన బదిలీపై పాఠశాల నుండి వెళుతున్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల్లో చేసిన కృషి పలువురికి ఆదర్శం కావాలి. అనేక సృజనాత్మక బోధనా పద్ధతులు అమలు చేసి అద్భుతమైన అవకాశాలు కల్పించారు. గ్లోబల్ టీచర్ ప్రైజ్ 2023 ఫైనలిస్ట్‌గా ఎంపికయ్యారు. యునెస్కో, వర్కీ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏటా నిర్వహించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ అవార్డుకు ప్రపంచ వ్యాప్తంగా 8వేల మంది ఉపాధ్యాయులను ఎంపిక చేస్తే టాప్ 50మంది జాబితాలో ఒకరుగా నిలవడం దేశానికే గర్వకారణం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారిగా ఆయన ఈ ఘనత సాధించారు. హరికృష్ణ తన పాఠశాల్లో స్కైప్, జూమ్ వంటి వీడియో కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి, ఇతర దేశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్ష సంభాషణలు జరిపేలా ప్రోత్సహించారు. ఇందులో భారతదేశానికి చెందిన విద్యార్థులు అమెరికా, కెనడా, స్వీడన్, ఫ్రాన్స్, క్రొయేషియా, టర్కీ వంటి దేశాల్లోని విద్యార్థులతో ఆంగ్ల భాషలో పత్రాల ద్వారా తమ భాషా నైపుణ్యాలను మెరుగు పర్చుకున్నారు. అమెరికాలోని నాసా శాస్త్రవేత్తలతో వీడియో కాల్ ద్వారా తమ విద్యార్థులను అనుసంధానం చేసి విజ్ఞాన చర్చలకు వేదిక అందించారు. ఇది శాస్త్ర సాంకేతిక పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచే గొప్ప ప్రయత్నంగా నిలిచింది. ఆంగ్ల భాషా ప్రయోగశాల తమ పాఠశాల్లో ఏర్పాటు చేసి విద్యార్థులు శ్రవణ, పఠన, వచన, రచనా నైపుణ్యాలు అభివృద్ధిపరచేలా చేశారు. దీనివల్ల ఆంగ్ల భాషపై భయం తొలగి విద్యార్థులు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతుని అన్నారు. తరగతుల్లో చదువుతో పాటు నైతికత, సామాజిక బాధ్యత, స్నేహపూర్వకం వంటి విలువల్ని నేర్పుతారు. ఆయన చూపిన మార్గం ద్వారా ఎందరో ఉపాధ్యాయులు తమ బోధనా విధానాల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రేరణ పొందుతున్నారు.

పాఠశాల మైదానం ముద్దాడుతున్న పచ్చారు హరికృష్ణ

యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు

• స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రకు తిలోదకాలు • అధికారుల ఆరంభ సూరత్వం

ప్రజాశక్తి - బాపట్ల

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను పట్టణంలో సమూలంగా నిర్మూలించేందుకు పురపాలక సంఘం పూర్తిగా విఫలమౌతోంది. ఇటీవల పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయించే హోల్ సేల్ దుకాణాలపై పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. 950కిలోల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పర్యావరణానికి హాని కలిగించే ఇతర ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని జిందాల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి తరలించారు. పట్టణంలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని కమిషనర్ ప్రకటించారు. అయితే పురపాలక అధికారులు చేపట్టిన ప్లాస్టిక్‌పై దాడులు ఆరంభ సూరత్వం గానే మారింది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ విక్రయాలు కొనసాగుతున్నాయి. పట్టించుకునే నాథుడు లేడు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయించకూడదని వ్యాపారులతో గతంలో కమిషనర్ సమావేశం నిర్వహించి మరీ చెప్పారు. అయితే లెక్కచేయకుండా పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల విక్రయాన్ని రెట్టింపు చేస్తున్నారు. పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్తలో 30శాతం వరకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ఉంటున్నాయి. అయినప్పటికీ ప్రజారోగ్య శాఖ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుకాణాలపై దాడులు చేయడంతో విక్రయిస్తే చర్యలు తీసుకుంటారని వ్యాపారస్తులు కొంతమేర గోప్యత పాటించారు.

మార్కెట్లో యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వాడుతున్న దృశ్యం

స్వచ్ఛాంధ్ర లక్ష్యానికి తూట్లు

పర్యావరణాన్ని పరిరక్షించండి, భావితరాలను కాపాడండని స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం కల్పించే దిశగా ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి అమలు చేస్తుంది. జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకున్న పట్టణంలో పర్యావరణ పరిరక్షణకు అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా పట్టణంలో క్యారీ బ్యాగుల వినియోగాన్ని నిర్మూలించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల గ్రామానికి చెందిన నీలం మంగమ్మ(45)ను కుటుంబ కహల నేపథ్యంలో ఆమె భర్త నీలం శ్రీనివాసరావు ఆదివారం హత్య చేసినట్లు ఎస్ఐ రత్న కుమారి తెలిపారు. వేకువ జామున హత్య చేసినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి భార్య, భర్తలు గొడవపడినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దీనితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిందితుడుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శాకాహార అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జీవహింస వద్దని, శాఖాహారమే ముద్దనే నినాదంతో శాఖాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు. శాఖాహారం అమృత ఆహారమని పలువురు పేర్కొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి పొన్నపల్లి అగ్రహారం వరకు ర్యాలీ నిర్వహించారు. శాకాహారమే ఆరోగ్యమని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పి ఆర్ పరమేశ్వరరెడ్డి, వెలగపూడి లక్ష్మణరావు, మాధవ వర్మ, తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు ధ్యాన గద్దర్ భూపతి రాజు, గొల్లపూడి రామారావు, పొన్నపల్లి రామకృష్ణ, తపోవన వ్యాసాశ్రమ నిర్వాహకులు వంగర శ్రీనివాస సిద్ధాంతి పాల్గొన్నారు.

టిడిపి ప్రభ

వైసిపి ప్రభ

పోటాపోటీగా సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు పోటీ పడ్డాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సారథ్యంలో విద్యుత్ ప్రభను నాయుడు బజారులో ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సారథ్యంలో వైసిపి విద్యుత్ ప్రభను రాజాజీవీధిలో ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక కంభం రోడ్డులో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. అన్ని విద్యుత్ ప్రభలపై సినీ గ్లామర్ తలుక్కుమంది.

చీరాల మున్సిపల్ కార్యాలయంలో

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే ఈ కార్యక్రమాన్ని ఈసారి చీరాలలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నిర్ణయించారు. ఈ మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజల సౌలభ్యం కోసం చీరాల నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చీరాల నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మోసం చేసిన వారిపై చర్యలేవీ.?

రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి పూనూరి సుబ్బారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పిస్తానని రూ.10 లక్షలు తీసుకొని మోసం చేసిన కాంగ్రెస్ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని దొడ్డవరం సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి పూనూరి సుబ్బారావు కోరారు. స్థానిక ఎంసిఎ భవన్‌లో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పూనూరి సుబ్బారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పిస్తానని నాగలక్ష్మి రూ.10 లక్షలు తీసుకున్నారన్నారు. తీరా టిక్కెట్ ప్రకటించే సరికి జాబితాలో తన పేరు లేదని, ఆమెను డబ్బులు అడుగగా, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు. డబ్బులు తీసుకొని మోసం చేసిన నాగలక్ష్మిపై పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

'పంచాయతీ రాజ్' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులో ఈ నెల 24 నుంచి నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్, గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అతిదగ్గరగా ఉండే పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల బలోపేతంతోనే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి.వీరభద్రాచారి మాట్లాడుతూ ఒంగోలులో ఈ నెల 24 నుండి 27 వరకు జరిగే ఈ సదస్సులో సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొనాలన్నారు. ఎంపిక చేసిన వారికి ఉత్తమ అవార్డులు కూడా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు రోజుల పంచాయతీరాజ్ సదస్సుల్లో ముఖ్య అతిథులుగా మంత్రులు, జడ్పీ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, డిపిఒ, జడ్పీ సిఇఒ పాల్గొంటారన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే

చట్టప్రకారం కఠినచర్యలు

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శనివారం రాత్రి జిల్లాలోని లాడ్జిలు, రిసార్ట్స్, హెూటళ్లు, రెస్టారెంట్లు, దాబా లను ఆకస్మికంగా తనిఖీలు చేసి విస్తతంగా సోదాలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించి గదులను తనిఖీ చేసారు. బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులు తనిఖీ చేసుకొని వారి వివరాలను రికార్డులో సక్రమంగా నమోదు చేసుకోవాలని పోలీసు అధికారులను నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలకు, బెట్టింగ్ లకు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని గుర్తించి, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో శనివారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు జిల్లాలోని లాడ్జిలు, హెూటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను పోలీసు అధికారులు విస్తతంగా తనిఖీ చేశారన్నారు.

లాడ్జీలో తనిఖీ చేస్తున్న పోలీసులు

జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న 75 లాడ్జిలు రిసార్ట్స్ హెూటళ్లను పోలీసు అధికారులు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ నుండి డిఎస్పి స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారన్నారు. నేరాలకు పాల్పడేవారు, బెట్టింగ్ లు నిర్వహించే వారు, గంజాయి సేవించేవారు, ఇతర పలు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు సహజంగా తాత్కాలిక ఆవాసం కోసం వీటిని ఎంచుకుంటారన్నారు. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. హెూటళ్లు, లాడ్జిలు, రిసార్ట్సులలో తాత్కాలికంగా బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసి వారి వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించడం జరిగిందన్నారు. రెస్టారెంట్లు దాబాలలో ఇతర ప్రదేశాలలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు గురించిన సమాచారం ఉంటే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100.112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

ఓ హోటల్‌లో తనిఖీ చేస్తున్న తాలూకా సిఐ అజయ్‌కుమార్

సిసి కెమెరాలు తప్పనిసరి

- నేర నియంత్రణే లక్ష్యంగా..

లాడ్జీలు, హోటళ్లలో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

నేర నియంత్రణ, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జి, డార్మిటరీస్, హోటళ్లలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు తెలియజేశారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి, అనుమానాస్పద వ్యక్తులు యొక్క వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డార్మిటరీస్, హెూటల్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- **2024-29లో 'నూతన పారిశ్రామిక అభివృద్ధి పాలసీ'**
- **జిల్లాలో 907 ఎంఎస్ఎంఇలకు రూ.178.92 కోట్లు ప్రోత్సాహం**
- **జిల్లా పరిశ్రమల అధికారి బి.శ్రీనివాసరావు**

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2024-29 'నూతన పారిశ్రామిక అభివద్ధి పాలసీ' ద్వారా యువతను ప్రోత్సహిస్తోంది. దీంతో పాటు జిల్లాలో ఏర్పాటుచేసిన 'ఎంఎస్ఎంఇ' లకు ఇన్సెంటివ్‌లు (ప్రోత్సాహం)అందించటం, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఎంఎస్ఎంఇ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్) ఏర్పాటు ద్వారా యువతను ప్రోత్సహించేందుకు జిల్లాలో కషి జరుగుతుంది. 2021 నుంచి పారిశ్రామిక అభివద్ధికి నిధుల కొరత ఉంది. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఈ ఏడాది యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పరిశ్రమల అభివద్ధికి కషి జరుగుతుందని చెబుతున్న జిల్లా పరిశ్రమల అధికారి బి శ్రీనివాసరావుతో ముఖాముఖి..

రూ.178.92 కోట్లు ఇన్సెంటివ్...

జిల్లాలో నెలకొల్పిన 907 సూక్ష్మ చిన్న మరియు మధ్య తరగతి పరిశ్రమల అభివద్ధికి రూ 178.92 కోట్లు ప్రభుత్వం ద్వారా ఇన్సెంటివ్(ప్రోత్సాహం) మంజూరయింది. ఈ 907 యూనిట్లు స్థితి గతులు సర్వే చేసి ఆయా యూనిట్ల (స్టేటస్) నిర్వహణ ప్రకారం ప్రోత్సాహం అందజేయబడుతుంది. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్స్ ద్వారా సర్వే కొనసాగుతుంది. ఈ పాటికే 502 యూనిట్లు సర్వే పూర్తి చేసి రూ 102.72 కోట్ల ఇన్సెంటివ్ లు అందించేందుకు నివేదికలు పంపించడం జరిగింది. మే 15 నాటికి మొత్తం పూర్తి చేయడానికి సిబ్బంది కషి చేస్తున్నారు.

2024-29 న్యూ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ..

ఈ ఐదేళ్లలో ఎంఎస్ఎంఇలు (సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు) మొదలుకుని భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అనేక రాయితీలు ప్రకటించింది. టెక్నాలజీ అప్ గ్రడేషన్ మొదలు, ల్యాండ్ కన్వర్షన్, పెట్టుబడి సబ్సిడీ, పవర్ సబ్సిడీ, వడ్డీ రాయితీ, సేల్స్ టాక్స్ రాయితీ, 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలు పొందవచ్చు. వీటిలో 'సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల పాలసి', 'ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసి','ఫుడ్ ప్రాసెసింగ్ పాలసి', 'టెక్స్టైల్స్ మరియు అపేరల్ పాలసి' వంటి నాలుగు క్యాటగరిలలో పరిశ్రమల స్థాపనకు విధివిధానాలు రూపొందించింది. జిల్లాలో వీటి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం (పిఎంఇజిపి):

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో యువతకు ఈ పథకం ద్వారా వివిధ వ్యాపారాలు మరియు పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది, తద్వారా ఉపాధి కల్పన మరియు ఆర్థిక అభివద్ధికి దోహద పడుతుంది.వ్యాపారం, పరిశ్రమ ప్రారంభించడానికి రుణాలు, ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలు, వ్యాపార నిర్వహణ శిక్షణ, వ్యాపార నమూనాలకు సహకారం అందించడం జరుగుతుంది.వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ అటవీ ఆధారిత ఉత్పత్తులు,చేతితో తయారు చేసిన కాగితం మరియు ఫైబర్ ఖనిజ ఆధారిత ఉత్పత్తులు,పాలిమర్ మరియు రసాయన ఆధారిత ఉత్పత్తులు,గ్రామీణ ఇంజనీరింగ్ మరియు బయోటెక్ సేవ మరియు వస్త్రాలు వంటి చిన్న పరిశ్రమలు, వ్యాపారాలకు సంబందించి జిల్లాకు 87 యూనిట్లు కేటాయించగా టార్గెట్ కు మించి 295 దరఖాస్తులు వచ్చాయి. త్వరలోనే ఈ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం..

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం..

ఈ పథకం 18 రకాల వత్తులలో పని చేస్తున్న చేతివత్తులవారికి ఉపాధి కల్పిస్తుంది. వడ్రంగి , పడవ తయారీదారు, కవచ తయారీదారు, కమ్మరి,కంసాలి, తాళాలు చేసేవారు, బంగారు పనివారు, కుమ్మరి, శిల్పి, రాళ్ల పగలగొట్టేవారు, చెప్పులు కుట్టేవారు, తాపీ మేస్త్రి, బుట్టలు,చాపలు,చీపుర్లు తయారీదారు, కొయ్యపని, నేత, బొమ్మల తయారీదారు , క్షురకులు,దండల తయారీదారు, దోబి, దర్జీ, చేపల వలలు తయారీ దారులకు వారం నుండి 15 రోజులు శిక్షణ (రోజుకు రూ 500 లు స్టయిఫండ్)తో పాటు రూ.15000 టూల్ కిట్ ఉచితంగా అందిస్తారు. శిక్షణ పూర్తయిన వారికి, ఎటువంటి హామీ లేకుండా రూ 1లక్ష స్వల్ప వడ్డీకి ఋణం అందిస్తారు.కాగా 18 నెలలు లోగా ఈ రుణాన్ని తిరిగి చెల్లిస్తే మరో రూ 2 లక్షలు ఋణంగా పొందొచ్చు. 26 నెలల్లో ఈ ఋణం తిరిగి చెల్లిస్తే మరో రూ 3 లక్షలు ఋణం పొందే వీలుంది.